సత్యజిత్ రే బెంగాలీలో నిరుద్యోగ సమస్యమీద తీసిన సినిమా కథ అనుకునేరు—కాదు; గుంటూరు బ్రాడీపేట ఓవర్ బ్రిడ్జ్ దగ్గర జరిగిన ఓ అమ్మాయి కథ.

లక్ష్మి పెద్ద అందమైనది కాకపోయినా అనాకారిమాత్రం కాదు. ముఖ్యంగా ఆమె సౌజన్యం, సౌశీల్యం ఆమెకు పెట్టని ఆభరణాలుగా శోభించాయి. దానికితోడు కవులు ప్రబంధాల్లో వర్ణించేటట్లుండే ఆమె కళ్లు చూపరులను ఇట్టే సమ్మోహితులను చేసేవి. గుంటూరు బ్రాడీపేట నాలుగోలైనునుండి బయలుదేరి ఓవర్ బ్రిడ్జ్ మీదుగా దిగి తన కాలేజీకై వెళ్తుంటే రెండువైపులా నల్లకలువ తోరణాలు కట్టినట్లుగానూ, తుమ్మెద బారులు తీర్చినట్లుగానూ, మరుని తూలన్నీ చూపులరూపంలో చూపరుల ఉన్మత్తులను చేసేటట్లుగానూ వుండే అయితే మధుకరులకి సంపెంగల పై అసంభవమయినట్లే ఆమె సౌశీల్యం ఈ కల్హార మాలికలుకూడా ఎవ్వరి లోనూ పడలేదు. అలా పడలేదు అని సహజం తనదారిని తాను పోతే కథ అసలు జరిగేదే కాదు. స్వవరంలో రాజులు పంక్తులుకట్టి ఈ

వచ్చే స్టూడెంట్లు ఓవర్‌బ్రిడ్జి పైనా క్రిందా గజానికొకడు నిలబడి ఎప్పుడామె కటాక్షవీక్షణం తమలో ఏ అదృష్టవంతుడి మీద ప్రసరిస్తుందోనని అలా పరీక్షణలో తమ అమూల్యమైన కాలాన్ని వాళ్ళ తండ్రులు ఇంటినుండి పంపే డబ్బు కన్నా ఇంకా నిర్లక్ష్యంగా లెక్కాపత్రం లేకుండా ఖర్చుపెట్టేసేవారు. అయినాసరే ఆమె అలా తలవంచుకొనే కాలేజీకి పోయేది. అలా తలవంచుకొనే ఇంటికి చేరేది. దీనితో పిల్లలలో పంతం హెచ్చింది. వాళ్ళ పంతంతోబాటు ఈమె ాశీల్యంకూడా రెట్టింపయింది.

లక్ష్మి తలవంచుకొని ఇంటినుండి యలుదేరేది. వాకిట్లోనే రెండు ఇకి ంపులు. మూడు సకిలింపులు. మరి లుగు అడుగులు వేశాక కిళ్ళీకొట్టువద్ద లబడ్డ గొట్టాంపాటు కుర్రాడిపాట చెలియా కనరావా!". గమ్యమెరిగిన ధకునిలా లక్ష్మిమాత్రం అచంచలంగా యంగా ఎడంచేతో పుస్తకాలను దయానికి హత్తుకొని తనమార్గాన వంచుకొని సాగిపోయేది. ఇంతలో డీపేట మెయిన్‌రోడ్ - ఓవర్ బ్రిడ్జ్. శక్యంకానంత ట్రాఫిక్. గజానికొక -ఏజ్ రోమియో. అయితే ఈ పద్మ హం అవలీలగా చీల్చుకొని ముందుకు డం లక్ష్మికి వెన్నతోబెట్టిన విద్య. య్యడు ఉదయించడమన్నా ఆలస్యం దేమో కాని వాసు ఓవర్‌బ్రిడ్జ్‌వద్ద అటెండెన్సు వేసుకోవడం మాత్రం అన్ని ఋతువులలోనూ క్రమం తప్పకుండా టంచన్‌గా చేసేవాడు. కోటప్ప వైద్యశాలవద్ద అదే సమయానికి రవి ప్రత్యక్షం. మరో యాభై గజాల కవతల దారితప్పిన ప్రయాణీకునిలా పోయిన వస్తువును వెతుక్కుంటున్నట్లు కాసేపు నేలనూ, మరి కాసేపు శూన్యాన్ని చూస్తూ తిరిగే జాన్—హిప్పీ స్టయిల్‌లో జెంపలు కిందిదాకా పెంచిన బక్కపలచని కుర్రాడు. అయితే లక్ష్మి సమానాంతర రేఖలనుంచి వెల్వడే కల్వపూల దండలు ఎంతవేస్తూ కాలేజీగేట్లవైపే చూస్తుండటంతో రోడ్ల పక్క పాంథులకు ఈ చూపుల ఒయాసిస్సులు గగనకుసుమాలైనాయి. కుందేటి కొమ్ములైనాయి. అందని మ్రానిపండ్లయినాయి.

లక్ష్మి, పద్మాక్షీ ప్రాణ స్నేహితురాండ్రు. మంచీ చెడులు ఏకాంతంగా ముచ్చటించుకునేవారు.

పద్మాక్షి అనేది "అక్కా నీ కళ్ళు దేవుడు నాకిస్తే నా ఓహ్—ఈ ప్రపంచాన్నంతా ఏకచ్ఛత్రాధిపత్యంతో ఏలేదాన్ని" అని.

లక్ష్మి నవ్వి "పిచ్చిపిల్లా—ఆడదానికి అంత అందం మంచిదికాదు కూడాను. అయినా నీ కళ్ళకుమాత్రం ఏంలోవం? కాస్త కాటుక పెట్టుకుంటే చాలు, కళకళ లాడుతూ రంభలా వుంటావు."

"నువ్వు పొగడాల్సిందే నమ్మా

చూడక్కా—నీ చూపులకోసం ఎన్నెన్ని శాతకాలు అలా పడిగాపులు కాస్తున్నాయో."

"అది నా దురదృష్టం. నేనేం ఉద్యోగాలు చేసి ఊళ్లేలబోవడం లేదు. బ్యూటీ కంటెస్టులలో పాల్గొనడమూ లేదు. పెళ్ళి ట్రెయినింగులో ఇదొక భాగమని మావాళ్లు ఇంట్లో బలవంతం చేస్తే గత్యంతరం లేక ఒప్పేసుకున్నాను. లేకుంటే నాకీ కాలేజీ ముఖమే చూడాలని జీవితంలో కోరిక లేదు. ఏదో కాలక్షేపానికి ఇంట్లో పుస్తకాలు చదువుకుంటూ వంట చేస్తానే కాని—అక్బరు ఏ సంవత్సరంలో ఏ కోటను ముట్టడించాడూ. అబుల్ ఫజల్ వ్రాసిన జమాపద్దుల చిట్టాలో—ముట్టడిలో ఆదాయం ఎంత వుంది, వ్యయం ఎంత వుందీ, జంకిన్స్ చెవిని కోసినందుకు ఎన్ని సంవత్సరాలు తన్నుకుచచ్చారూ—ఈ వివరాలన్నీ నాకెందుకు పద్మాక్షీ—నేనేం హిస్టరీ లెక్చరర్ని కాబోవడం లేదు—పైగా ఇవి నా నిత్యజీవితావసరాలకు ఏ విధంగానూ తోడ్పడవు."

"నీవు బీ.సి. నాటి పిల్లవు అక్కా! బ్రహ్మదేవుడు పాత చింతకాయ పచ్చడి వంటి బూజుపట్టిన భావాలు కల నీవంటి వాళ్ళకు బ్రహ్మాండమైన సౌందర్యం ఇస్తాడు. ప్రోగ్రెసివ్ వ్యూస్ కల నావంటి వాళ్లకుమాత్రం న్యాయం చేకూర్చడు. సృష్టిలో ఇదొక వింత—ఏం చేస్తాం"

"పద్మా—అజ్ఞానంలో పడి టెంపరరీ ఎట్రాక్షన్స్‌కూ, నివిమాల ప్రభావానికి లోబడి ఇలా మాట్లాడుతున్నావు కా! ఈ బాధ పగవాడిక్కూడా వద్దు. హాయిగ స్వేచ్ఛగా నా ఊపిరేదో నన్ను పీల్చుకో నీయకుండా అంగరక్షకుల్లా నిరంతర నన్ను అణువణువూ పరీక్షిస్తూ ఇల వెంటనంటుతుంటే ఎంత బాధ వేస్తుంద తెలుసా, బాధను మించిన అసహ్యమ జుగుప్సాకూడా కలుగుతుంది. ప్రతిరోజ ఈ చదువు మానేసి ఇంట్లో కూర్చుం మని పొద్దునొకసారీ సాయంత్రం ఒ సారీ అనుకుంటాను నేను. కాని తప్పదు కర్తవ్యం—గత్యంతరం లేదు. ఇ అవస్థ పడవలసిందే. ఆ వచ్చే వరుడెవ సెలెక్ట్ చేసుకోవాలంటే ఈ డిగ్రీకూ తోకలా వ్రేలాడుతుండాలట కదా! నాన్న రోజూ పదిసార్లంటారీ మా నిజంగా ఆయనకెక్కడ గుండెపో వస్తుందో నావల్లనని, ఇలా నోరుము కొని తల వంచుకొని చదువుల నాట ఆడేస్తున్నాను."

"కోతలు కొయ్యకోయ్. నా ద కూడా ఎందుకు దాస్తావు నిజం. ఇంతమందిని నీవు ఆకర్షించగలిగావ అది నీకు నిజంగా గర్వకారణం కా కాబట్టే ఊరుకున్నావు కాని లేక వాళ్ళమీద ఎప్పుడో పోలీసు రిపోర్టు వుండేదానివి. నా వెంటనే కనుక వా పడివుంటేనా ఓ ఆట పట్టించిఉ దాన్ని."

"బుద్ధిలేని పిల్లా—సినిమా డైలాగులు
ల్లించకు. సినిమాలు వేరు. జీవితాలు
వేరు. తెరమీదిదంతా నటన. ఇదంతా
జీవితం. కఠోర సత్యం. నీవా మగపిల్ల
ను ఆటపట్టిస్తావా? ఏం ఆట పట్టిస్తావే
బతుక్కి. ఆకుమీద ముల్లుపడ్డా, ముల్లు
ద ఆకుపడ్డా ఆకే చినిగిపోతుంది. ఆ
లీసులు కూడా మనుషులే. మొన్న
త్తగా వచ్చిన పోలీసాఫీసరు పగపట్టి
వ్ టీజర్స్ నందరినీ అరెస్టు చేశాడు.
తో గొట్టాం ప్యాంట్లను కోసి రోడ్డు
ద నడిపించాడు. అలా చేయబడ్డ
ళ్లలో ఓ పెద్ద రాజకీయ నేత్తా బిజినెస్
గ్నెట్, కొడుకు కూడా వున్నాడట.
తం. పోలీసాయనకు ట్రాన్స్‌ఫర్.
గా వున్నాయి పరిస్థితులు."

"పోనీ ఒక్కసారైనా నువ్వు మృదు
గానైనా ఒక్కర్నీ మందలించినట్లు
డలేదు నేను."

"అందుకని ఈ జాతర మొత్తమూ
ఇష్టమని నిర్ణయానికి వచ్చావేమిటి?
డ్ వి—నీకు నిజంగా బ్రెన్ లేదు
. మంత్రాలకు చింతకాయలు రాలవు.
మందలింపులకూ, బెదిరింపులకూ
లొంగి రారు. మొన్న బెజవాడ
పత్రిక ఆఫీసు రోడ్‌న మా బంధువుల
మ్మాయి కుసుమ పోతుంటే ఓ ఈవ్
వెంటపడ్డాట. "నీకేం బుద్ధిలేదా—
తల్లిలేదా? అక్కాచెల్లెళ్ళు లేరా? అని
నసంగా ఈ పిల్ల రభస చేస్తే వాడు

"లేకేం—అంతా వున్నారు పిల్లా—
ఒక్క భార్యమాత్రమే లేదు" అని నలు
గురూ గుమికూడే లోపల సైకిలెక్కి
పారిపోయాడట. వెధవ సినిమా డైలా
గులూ వాడూను. అందుకే తలవంచుకొని
లేని ధైర్యసాహసాన్ని అనువుతెచ్చుకొని
ఇలా కాలక్షేపం చేస్తున్నాను నేను పద్మా!
ఎంత తల దువ్వుకోకుండా ఫ్యాషనబుల్
చీరెలు కట్టుకోకుండా, సంసార పక్షంగా
పోతున్నా ఈ పోరు తప్పడంలేదు."

"ఆ ముఖముళ్ళయినా త్వరగా పడే
ట్లు మీ నాయన్ను చెయ్యమను. మంగళ
సూత్రం చూస్తే ఈ పిల్లలకి తుపాకి
గుండ్లని చూచినట్లవుతుంది."

"అఘోరించినట్లుంది నీ తెలివి —
అదే అయితే ఇంక అసలు చదువెందుకే
నాకు—దానికోసమే ఈ పాట్లన్నీ."

"పోనీ నేను కడతాను కట్టించుకో."

"నోరు మూసుకో. నీ జోక్స్‌కు
హద్దూ పద్దూ లేకుండా పోతున్నాయి.
జీవితం కథ కాదు. కఠోరసత్యం. ఇది
గుర్తు పెట్టుకుంటే నీకీ పరాచికాలూ,
వ్యామోహాలూ రెండూ వుండవు"

• •

కాలేజీలో స్టూడెంట్స్ యూనియన్
ఎన్నికలు.

అంతా ఎటుచూచినా కోలాహలమే.

ఓ ఎం. ఎల్. ఏ ఎలక్షనంత హడా
వుడి పెరిగింది. కరపత్రాలు గోడలపై
వ్రాతలూ, కార్లతో ప్రచారాలూ అంతా

యు వ



రాజకీయ వాతావరణమే. అందులో ఒక గ్రూపు తమ రాజకీయాలకు అనుగుణంగా అందరు అభ్యర్థులనూ నియమించుకొని లాంగ్వేజి ఎసోసియేషన్ పోస్టుకు ఒక స్త్రీని నిలబెట్టాలని నిశ్చయించారు.

"ఎవరిని నిలబెట్టాలి?" ప్రశ్నించుకున్నారు వాళ్లు.

"ఇంకెవరిని, లక్ష్మిని నిలబెడితే సరి—ఆమె మనవెంట వుంటే చాలు. మొత్తం గ్రూపంతా గెలుస్తుంది. పిచ్చెక్కినట్లు వచ్చి ఓట్లేసి పోతారంతా మనకే"

అందరిదీ ఇదే అభిప్రాయం.

ఇంకేం వెళ్ళి ఆమెను ఒప్పిస్తే సరి

కాని ఒప్పుకుంటుందా??

ఏమో....

ఈ సదవకాశాన్ని ఉపయోగించుకునేందుకు ట్రిమ్‌గా తయారై బయలుదేరాడు వాసు.

లేడీస్ వెయిటింగ్ రూం ఇవతల కాచాడు.

క్లాసు కాగానే గదిలోకి వెళ్తూ కొంచెం దూరంనుంచే గమనించింది వాసును. ఇవ్వాళ వీడేదో సాహసానికి పూనుకున్నాడే అనుకున్నది.

"ఏమండీ...."

"ఆఁ—ఏమిటి?" జంకూ గొంకూ లేకుండా నిలబడి అడిగింది లక్ష్మి.

"మేం ఎలక్షన్లకు పోటీ చేస్తున్నాం"

"సరే—నా ఓటు మీకే ఇస్తాను."

లక్ష్మి వెళ్ళబోయింది.

"మేమంటే నేను కాదు — మా గ్రూపువాళ్లు. వాళ్లు మిమ్మల్ని కూడా లిటరరీ అసోసియేషన్‌కు అభ్యర్థిగా ఎంచు

కున్నారు.''

''క్షమించండి. నాకిలాంటివి నచ్చవు.''

''మీరట్లా అంటే మా గ్రూపంతా ఏం కావాలి?''

''మీ గ్రూపు ఏ గంగలోనన్నా దిగండి. నాకీ ఎలక్షన్లు వగైరాలు నచ్చవు. క్షమించండి'' వెయిటింగ్ రూంలోకి వెళ్ళిపోయింది. మూడుముక్కల్లో సంభాషణ తేలిపోయింది.

వాసు యుద్ధంలో ఓడిపోయిన వీరుడిలా తిరుగుముఖం పట్టాడు.

చూస్తుండగానే పదిమంది జమకూడారు.

''ఏం మాట్లాడిందిరా వాసూ—మాకు చెప్పకూడదా?''

''ఒప్పుకుందా? మనతోబాటు కాన్వాసుకు వస్తానందా?''

ప్రశ్నల పరంపర—

''నువ్వదృష్టవంతుడివిరా — నీతో మాట్లాడింది.''

అభినందనల వర్షం—

''అరేయ్—నన్ను చంపకండి—ఏ గంగలోనన్నా దూకమని తిట్టి పంపింది.''

''అరే—అలా అన్నదా—అయితే ఇంకా అదృష్టవంతుడివి — ఆవిడ చేత తిట్లు తిన్న మొదటి హీరోవు నీవు. ఇంకేం దూకు లక్ష్మి సౌందర్య గంగలో—ఒకటే గోల.

•

''ఏమంటాడే వాడు?'' పద్మాక్షి ప్రశ్న.

''ఆ—ఏవో వాడి మొఖం ఎలక్షన్సట — నిలబడాలిట — ఇదో నెపం పలకరించేందుకు'' నిర్లక్ష్యంగా అన్నది లక్ష్మి.

''అసలు సంభాషణ ఏం జరిగింది?''

''పద్మాక్షీ—ఏం నీకు మతిపోతున్నది రోజురోజుకూ. ఇలాంటి అల్పవిషయాలపై అంత ఫాసినేషన్ పనికిరాదు. ఎవ్వళ్ళో సవాలక్షగాళ్లు వస్తుంటారు, పోతుంటారు. కాని మన లక్ష్యమేమిటో అదే చూచుకోవాలి.''

పద్మాక్షిమాత్రం లక్ష్మిని తమ మధ్య నిలబడ్డ ఓ 'హెలెన్ ఆఫ్ ట్రాయ్'లా భావించి చూస్తున్నది. ఈజిప్ట్ రాణి క్లియోపాత్రాలా అనుకొని మనస్సులోనే ఆరాధిస్తున్నది—

''ఏమిటే ఈ తన్మయత్వం.''

''అక్కా — నీ అదృష్టానికి నేను అసూయపడుతున్నాను—నువ్వెంత అందమైనదానివి.''

''మూర్ఖురాలా—అందం అశాశ్వతమైనది. శరీర సౌందర్యం ఏముంది? ఏ జబ్బు వచ్చినా నశించిపోవచ్చు.''

' భగవద్గీత ఇంట్లో విని విని నాకు వంటబట్టినట్లుందక్కా కాని చూడు నువ్వంటే ఎంత గ్లామరో—ఎట్రాక్షనో... నీకుకూడా మనసులో ఏ మూలో ఆనందం వుండే తీరాలి ఈ ఘనతకు.

"అందుకే నిన్ను నేను స్టుపిడ్ అంటున్నది—ఈ వందిమాగధుల కైవారాల సంకెళ్ళనుండి విముక్తి ఎప్పుడా అవి భావిస్తుంటే నాకిది ఆనందమా?"

"కాకుంటే ప్రిన్సిపాల్‌కు ఒక్కరి మీదనన్నా ఎందుకు రిపోర్ట్ చేయలేదు."

"ఆయనది రెండువైపులా వాడిగల కత్తి. అటు అబ్బాయిలను సస్పెండు చేయడంతోబాటు బికినీ పెరేడ్‌లా ఏమిటీ వేషాలు? ఇది కాలేజీ అనుకున్నారా? బ్యూటీ కాంపిటీషన్‌లో పాల్గొనేందుకు వచ్చారనుకున్నారా?" అని ఈ గుర్రపు జాళ్ల కన్నిటికీ ఫైన్ వేస్తాడు—రచ్చకెక్కడం ఎవరికిమాత్ర మేమంత ఆనందకరమైన విషయం."

కొద్దిరోజుల్లోనే ఎలక్షన్లకు అభ్యర్థులు నిలబడ్డారు. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ, ఆర్ట్ రిప్రెజెంటేటివ్, లాంగ్వేజ్ రిప్రెజెంటేటివ్. గేమ్స్ సెక్రెటరీ, క్లాస్ రిప్రెజెంటేటివ్—మొత్తం ఎనిమిది ఓట్లు—నాలుగు గ్రూపులు — ఇండిపెండెంట్లతో కూడా కలిపి మొత్తం నలభైమంది అభ్యర్థులు. ఒక్కొక్క అభ్యర్థికీ ఇరవైమంది వందిమాగధులు.

అంతా లక్ష్మి చుట్టూ ప్రదక్షిణం చేశారు.

తడవ కొక డొక కరపత్రం తీసుకొని లక్ష్మి కందించి "మీ ఓటు మాకే వేస్తారు కదూ—షూర్‌గా—" ఇలా ఏదో మాట్లాడానన్న సంతృప్తితో వెళ్ళేవాడు.

వీళ్ళ వెర్రి మొర్రి వేషాలు చూచి అసహ్యించుకొని ఈ కరపత్రాల సన్నిటినీ ఇంట్లో వాళ్ళ బాబాయి షేవింగ్ సబ్బు తుడుచుకునేందుకు పడేసింది.

కొద్దిరోజుల్లో ఎలక్షన్లయినాయి.

పోలింగుకుకూడా వెళ్ళలేదు లక్ష్మి.

ఎవరో కొందరు గెలిచారు. కొందరు ఓడారు.

ఈ జాతరమాత్రం ముగిసింది.

పీడ వదిలిపోయింది అనుకుంది లక్ష్మి.

మళ్ళీ ఆమె కాలేజీ ప్రయాణం ప్రారంభం.

మళ్ళీ "చెలియా కనరావా" పాట.

మళ్ళీ ఓవర్‌బ్రిడ్జ్‌వద్ద వాసు ఎటెండెన్స్.

ఆర్య జోజప్ప వైద్యశాల ముందు రవి.

అలాగే శూన్యాన్ని చూస్తూ చెంపలు పెంచుకున్న జాన్.

అంతా మామూలే.

* *

ఇలా వుండగా కాలేజీలో ఓ విచిత్రం జరిగింది.

కలకత్తాలోని ఆందోళనల కారణంగా పలుకుబడి కల చాలామంది సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులు 'వివిధ ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు.

అలా వచ్చినవారిలో ముకుల్ బెనర్జీ ఒకడు. ఆయన చాలాకాలం విజయవాడలో పనిచేసి ప్రమోషన్ మీద కలకత్తా వెళ్లాడు. అక్కడి అవ్యవస్థవల్ల తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు పంపమని కోరాడు. పైవాళ్లు అంగీకరించారు. తెచ్చి గుంటూరులో పోస్టు చేశారు.

రాగానే కుమార్తె సురేఖను కాలేజీలో చేర్పించాలని ప్రిన్స్‌పాల్‌కు ఫోన్ చేశాడు.

"ఓహో — బెనర్జీ సాబ్ — మళ్లీ వచ్చేశారేమిటి! మీరు మా ప్రాంతానికి ఇదివరకే చాలా పాత పరిచయం వుంది."

"అవునండీ — అమ్మాయికి సీటు కావాలి"

"ఓ యస్. ఖాళీలున్నాయి పంపండి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు వగైరాలతో."

కార్లో తెచ్చి డ్రాప్ చేసి వెళ్ళిపోయాడు కూతుర్ని.

సురేఖ కాలేజీలో చేరింది!

కాలేజీ మొత్తం విద్యుత్తాడనం, ఎలక్ట్రిక్ షాక్‌తో కంపించినట్లు చలించిపోయింది.

సురేఖ నిజంగా అందగత్తెల జాబితాలోనే చేరింది. కలకత్తా జామకాయలాంటి రంగు, కావ్యాల్లో వర్ణించేవిట్లుండే సంపెంగ పువ్వువంటి నాసిక, విదియ చంద్రునివంటి నుదురూ, శ్రీకారం చుట్టినట్లున్న చెవులూ, తుమ్మెదల్లాంటి ముంగురులూ, అస్తినాస్తి విచికిత్సతో కన్పడే కటీ, చిగురుటాకుల్లాంటి చేతులూ, అరటి బోదెలవంటి ఊరువులూ, కృష్ణా పులిన తలాలవంటి నితంబాలూ, హంసలవంటి నడక, చిలకలవంటి పలుకులూ, అలంకార సామగ్రి మొత్తం ఒకచోట కుప్ప పోసినట్లూ, కవుల లక్షణాలన్నిటికీ లక్ష్యమన్నట్లూ క్షణికం కాని విద్యుల్లతలా మెరుస్తుంది సురేఖా బెనర్జీ.

సౌందర్యం భాష అయితే ఈమె బాలవ్యాకరణం.

సౌందర్యం భావమయితే ఈమె శబ్దరత్నాకరం.

సౌందర్యం వసుచరిత్ర అయితే ఈమె సరస భూపాలీయం.

సౌందర్యం ఒక మహాకావ్యమయితే ఈమె ధ్వన్యాలోకం.

సురేఖా బెనర్జీ ఒక లక్షణం—ఆమే ఒక లక్ష్యం!!

రోజూ ఆఫీసుకెళ్తూ ముకుల్‌జీ కూతురును కారులో కాలేజీవద్ద డ్రాప్ చేసి వెళ్లేవాడు. వచ్చేటప్పుడు మాత్రం స్నేహితురాండ్రతో కబుర్లు చెప్పుకుంటూ ఇంటికి పోయేది సురేఖా బెనర్జీ!

ముకుల్‌జీ బ్రహ్మో; సురేఖకుకూడా ప్రార్థనా సమాజంతోనూ, సాంఘికోత్సవాలతోనూ బాగా పరిచయమే. అందుకనేమో చూస్తుండగానే తీగెలా అల్లుకుపోయింది మిత్రులతో. కలకత్తా సోషల్ లైఫ్ ముందు సురేఖకు గుంటూరు సముద్రం ముందొక చెరువులా కన్పించింది. ఎవరే పార్టీకి పిలిచినా సురేఖా



ఔత్సర్జి సిద్ధం. ఎవరూ పిలవకపోతే వాళ్ళింట్లోనే పార్టీలు ఏర్పాటుచేసేది. కాలేజీలో గర్ల్ ఫ్రెండ్స్‌తోబాటు బాయ్ ఫ్రెండ్స్‌కూడా ఉత్సాహంగా పాల్గొనేవారు పార్టీలల్లో. వీటితోబాటు చిన్న చిన్న పిక్నిక్స్. సినిమా ప్రోగ్రామ్ — ఓహ్! గుంటూరుకు మినియేచర్ 'ఓహ్ కల్కటా' స్థాయి వచ్చేసింది.

ఇప్పుడు లక్ష్మి బయలుదేరగానే 'చెలియా కనరావా' వినిపించడం మాని వేసింది. లక్ష్మి థియేటర్‌వద్ద బీట్ కాని స్టేబుబు వాసు అదృశ్యం. జోజప్ప వైద్య కళాశాల దగ్గర రవి కనపడటం మానేశాడు. అవతల శూన్యంలోకి చూచే హిప్పీ జాన్‌కూడా పత్తాలేదు. ఇప్పుడిక లక్ష్మి ఆనందాన్ని వర్ణించేందుకే భాషా చాలదు.

ఒక్కసారి శృంఖలాలనుండి బయట. రామచిలుకలా హాయిగా స్వేచ్ఛా వా వులను పీల్చింది. 'పీడ వదిలిపోయి పద్మాక్షీ' అని తన సంతోషాన్ని వ్య_ చేసింది పద్మతో. తన కిక ఈ అ రక్షకుల కాపలా తీరిపోయిందన్న మాట ఆ సురేఖ నెత్తిన పాలు పోద్దామనిపించి లక్ష్మికి.

లక్ష్మి మొదటినుంచి చాలా ము సరిగా మాట్లాడేది. అందుకనే సురేఖ వెంటనే స్నేహం కలుపలేకపోయిం నిజాని కామె కంత అవసరంకూడా పోయింది. సురేఖమాత్రం కన్పడ్డ వారినీ పలకరించేది. లక్ష్మి నికూ 'హలో' అంటూ నవుగురికోబాచే రెం మూడు సార్లు విష్‌చేసింది కూడా

సురేఖలో ఏదో వశీకరణ శక్తి వుంది. ఇట్టే స్నేహితులను ఆకర్షించి తన వెనుక ంది తిరిగేటట్లు చేసుకోగలిగేది. ఒక్క ్ష్మి తప్ప తక్కినవారంతా ఆమెకు ందిమాగధులే. ఆమె రూపమే వేరు. ఆమె కారే వేరు. ఆ స్టేటసే వేరు

కాలేజీలో కల్చరల్ డెలిగేషన్‌కు సెలక్షన్స్ వచ్చాయి. పేర్లు ఇవ్వవలసిం ని కోరారు. చాలామంది తమ పేర్లి చ్చారు. కాని దాదాపు ఏకగ్రీవంగా ందరూ తమ టీమ్‌కు సురేఖా బెనర్జీ ాయకత్వం వహించాలని కోరారు. క్ష్మికి వాళ్ళ వెర్రిని చూచి ఏడ్వాలో, వ్వాలో తోచలేదు పూర్వమయితే లాంటి అవకాశమేదైనా వస్తే చాలు ిగల్లా ముసిరేవారు ఫాన్స్. ఏదో ఒక ంక పెట్టుకొనివచ్చి తనతో మాట్లాడి ావడానికి పరితపించేవారు. తాను నిర్ల ్యంగా కసిరేది. అయినాసరే వాళ్ళు న్నబుచ్చుకొనకుండా 'అదే మహా ్రసాద' మన్నట్లు స్వీకరించి పోయేవాళ్లు. ని నేడు.....ఎంత తేడా! ఎంత హాయి!! ి పేరును ప్రతిపాదించినవాడూ లేడు. మ్న రమ్మని పిలిచిన దుర్మార్గుడూ డు.

ఆరోజు మామూలుగానే కాలేజీకి తున్నది. బ్రిడ్జిదగ్గర వాసు వెళ్తూ ్రించాడు. తన్ను చూడగానే ఏ పిపం ి. పెద్దపులినో చూచినట్లు భయపడి చుమించు పరుగెత్తినట్లు నడుచు కుంటూ వెళ్ళిపోయాడు. పారిపోతే వాసును ఏడిపించాలనీ పరాచికమాడాలని అనిపించింది లక్ష్మికి. ఈ విషయం పద్మతో చెప్పాలని కాలేజికి పోగానే చూచింది స్నేహితురాలి కోసం. కాని పద్మ కన్పడలేదు. కాలేజీకూడా చాలా డల్‌గా, కలర్‌లెస్‌గా వుంది. సాయం త్రానికి పద్మ కన్పడింది.

హడావుడిగా "ఏమిటీ అబ్బాయిల్లాగా నువ్వూ కొంపదీసి కాలేజీ మానుకొని ఏ మార్నింగ్ షోకో చెక్కెయ్యలేదు కదా."

"లేదే. ఇవ్వాళ రాజా రామ్మోహన రాయ్ జన్మతిథి. అందుకని సురేఖ గారింట్లో పార్టీకి వెళ్లాను. ఓహ్! నిజంగా ఏం ఉత్సాహం, ఏం తన్మయం."

పద్మకూడా సురేఖా వలయంలో తిరి గడం లక్ష్మి ఎన్నడూ ఊహించనేలేదు.

పద్మ అలా జన్మతిథి విశేషాలు వర్ణిం చుకు పోతున్నది. వేడుకలను స్వభావో క్తులతో, అతిశయోక్తులతో వివరిస్తూ వున్నది. లక్ష్మి కాసేపు విని విసుగు దలతో "ఎంత సేపూ ఈ సురేఖా మాహాత్మ్యమేనా? వేరే కబుర్లేమైనా వున్నాయా."

"కాదే లక్ష్మి. చెపితే నీకాశ్చర్యంగా వుంటుందేమో కాని, ఓహ్! అసలా కల్చరే వేరనుకో. ఆ భక్తి. ఆ తాదా త్మ్యం, ఆ సోషల్ గాదరింగూ — లక్ష్మి నువ్వు అనుభవించాల్సిందే కాని నేను వర్ణిస్తే లాభంలేదు.'

యువ.

లక్ష్మికి చికాకు క్షణక్షణానికి పెరుగుతున్నది. పద్మమాత్రం ఇదేమీ గమనించకుండా వెర్రిముఖం వేసుకొని సురేఖ ఘనతను వర్ణిస్తోంది. "మన కాలేజీ పిల్లలే కాదు. కలెక్టరుగారూ, పెద్దపెద్ద ఆఫీసర్లూ ఎంతమంది వచ్చిపోయారో పొద్దుటినుంచీ సాయంత్రందాకా — నీ కసలు బొత్తిగా తెలియనే తెలియదా లక్ష్మీ?"

"ఉహూఁ."

"అవునులే. పాత చింతకాయ పచ్చడిలా నువ్వే మూలనో నక్కి వుంటావు. లేకుంటే సురేఖ నీకూ తప్పకుండా ఇన్విటేషను ఇచ్చేవుండేది—ఆమె హృదయం ఎంతో విశాలం లక్ష్మీ."

లక్ష్మికి పద్మను చెప్పుతో తన్నాలనిపించింది.

విదిలించుకొని లేచి నిలబడి "చాల్లే నోరు మూసుకో—ఈ బోరు కట్టిపెట్టు."

"కాదే లక్ష్మీ—నీ పాత అంగరక్షకులు లేరూ వాసూ, రవీ, జానూ వాళ్ళంతా అక్కడ పార్టీలో వాటర్ సప్లయ్ చేస్తున్నారు అతిథులకి—ఆ జానుగాడి అవస్థయితే రాను రానూ వర్ణించలేననుకో. ఏదో పారేసుకున్నట్లు పరుగెత్తుతూ, గెంతుతూ నౌకరీ చేశాడు. అయితే ఎవ్వరూ దాన్ని నౌకరీగా భావించలేదు. ఉత్తమ సంస్కారంగా, సంఘసేవగా భావించారు."

లక్ష్మి నీలోత్పలాలు అరుణ కమలాలుగా మారాయి.

"పద్మా. మనస్సేమీ బాగాలేదు. ఏదైనా సినిమాకెళ్దామా?" లక్ష్మికి సినిమాకెళ్లాలనే కోరిక కలగడం ఇదే మొదటిసారి.

"సారీ మాడమ్—ఈ రాత్రికి సురేఖ గారింట్లో సభ వుంది. చాలా పెద్దపెద్ద వాళ్లు వచ్చి మాట్లాడుతారట. నన్ను తప్పకుండా రమ్మని ప్రామిస్ చేయించుకుంది. చేతిలో చెయ్యి వేసి వచ్చానుకూడా. క్షమించు లక్ష్మీ మరోరోజు వెళ్దాంలే." పద్మ చకచకా వెళ్లిపోయింది ముంజేతి వాచీ చూచుకుంటూ.

లక్ష్మి నిర్ఘాంతపోయి చూస్తున్నది పద్మపోయిన దిక్కుకే.

ఆ రాత్రి లక్ష్మికి నిద్రపట్టలేదు. సమాజం ఎందుకిలా వ్యామోహాలవెంట పరుగెత్తుతున్నది?? చాలాసేపు ఆలోచించింది. అంతుబట్టలేదు. తనలో ఏదో చెప్పలేని బాధ.

అదీ ఇదీ అని నిర్వచించలేని వేదన.

తనకూ తన కళ్ళకూ ఏమయింది??

తనలోని ఆకర్షణాశక్తి నశించిపోయిందా??

నమ్మ బుద్ధి కాలేదు.

ఒకరాత్రప్పుడు అద్దంలో కళ్ళు చూసుకున్నది. అవి వెనుకటిలా స్వచ్ఛంగా కనపడలేదు. ఎర్రగా పచ్చగా రంగులు రంగులుగా కన్పడ్డాయి. భయంవేసి కళ్లు మూసుకొని పడుకున్నది. కలల్లో ఏవేవో వింత వింత జంతువుల విలయనృత్యాలు.

అశాంతి—ఆరాటం.

మర్నాడు ఉదయమే కళ్ల డాక్టరు దగ్గరికెళ్లింది.

ఆకలిగొన్న తోడేలులా కూర్చొని వున్నాడు. బి. బి. సి. రావ్. "రా అమ్మా. లోపలికి రా. కూర్చో. ఏదీ ఆ బోర్డు చదువు." రాగానే అక్షరాల ఛార్టు ముందు కూర్చోబెట్టాడు. నిద్రలేమితో అస్తవ్యస్థంగా చదివింది లక్ష్మి.

"ఏదీ మొదటి రెండు పంక్తులూ మళ్లీ చదువు."

చదివింది లక్ష్మి. ఇదేమిటి తనకీ పరీక్ష? తన కళ్ళ మెరుపుకోసం ప్రత్యేక చికిత్సలూ. చిట్కాలూ చెప్తాడేమోనని వెళ్ళిందసలు లక్ష్మి.

"చూడమ్మాయ్—నీవు తొందరగానే మేలుకున్నావు. ఫరవాలేదు. ట్రీట్ చేస్తానులే."

"దేన్నిసార్" ఆశ్చర్యపోతూ అడిగింది లక్ష్మి—

రావు ఏదో మూడు పంక్తులున్న పేరు చెప్పాడు. అదొక జబ్బు పేరట జబ్బు కన్నా పేరే భయంకరంగా వుంది—

లక్ష్మి శూన్యంలోకి చూస్తున్నది మతిపోయినదానిలా

తనకి కళ్ళ జబ్బేమిటి? ఎవరన్నా వింటే నవ్వుతారు—కాని రావు వ్యవహారం చూస్తుంటే నమ్మక తప్పేట్లు లేదు.

"జోడు రేపు తీసుకుపో అమ్మాయ్. ఫరవాలేదులే—పో"

ఫీజు బిల్లు తయారుచేసి అందించాడు. బిల్లుతో సహా ఇల్లు చేరింది కాళ్ళీడ్చుకుంటూ—

తండ్రి ఏమీ అనలేదు—

తల్లి విసుక్కుంది—

మూలనున్న నాయనమ్మ అన్నది "అవేం మాయదారి జబ్బులో—ఇవ్వాళ అందరికీ జోళ్ళే—వాళ్ళ చదువుల చల్లగుండా—మా రోజుల్లో అయితే కుబ్బరంగా తవుడూ నెయ్యీ తిని బతికేవాళ్ళం. ఏ జబ్బులూ వుండేవి కాదు—ఇప్పుడో! ఏం నూనెలో నమ్మా మాయదారి నూనెలు—అసలీ చదువులేమిటి ఇరవై నాలుగ్గంటలూ అన్నం ముందు కూడా పుస్తకాలు పట్టుకొని కూర్చోడం—మా కాలంలో ఎరుగుదురా ఎవరన్నా?"

లక్ష్మికి దుఃఖం వచ్చింది—తానేం పశువా తవుడు తినడానికి—బియ్యంపైన విటమిన్లు లేకపోతే అది తన దోషమా??

అయినా తనకు కళ్ళ జబ్బా—??

అసంభవం. అబద్ధం—

మర్నాడు తండ్రే వెళ్ళి బిల్లు పే చేసి జోడు తెచ్చియిచ్చాడు లక్ష్మికి.

* *

కాలేజీలో ఎలక్యూషన్ ఛాంపియన్‌షిప్.

సెక్రెటరీ—పోటీ వివరాలు అందరికీ వివరిస్తున్నాడు—

పద్మ చెప్పింది "సురేఖ పాల్గొంటున్నదట ఇంగ్లీషు డిబేట్‌లో — పప్పు



పాల్గొంటే ఎంత బాగుండును లక్ష్మీ—''

''అవును పద్మా—ఆ రవిని పిలువు—నేనూ పాల్గొంటాను—''

పద్మ వింతగా చూస్తోంది లక్ష్మి వైపు.

రవి వచ్చాడు—

కాని ఇతడు మునపటి రవి కాదు—

అతనికి ఏ కలువ పూలదండల కోసమూ నిరీక్షణ లేదు. ఎవరినీ ప్రసన్నం చేసుకోవాలన్న కోరికా లేదు.

వచ్చాడు భయం భయంగా, బిక్కు బిక్కు మంటూ—

''ఏం మిస్టర్ పెద్దపులిని చూచినట్లు ఎందుకలా భయపడతావ్—'' నవ్వుతూ అంది లక్ష్మి—

లక్ష్మి జీవితంలో కాలేజీలో నవ్వడం అదే మొదటి సారి. అయినా సరే ఆ నవ్వు రవికి భయదాయకంగానే వుంది.

లక్ష్మి సంగతి ఎవరికి తెలియదు?

తన పేరిచ్చింది డిబేటింగ్‌లో పాల్గొనేందుకు—అంతే పేరు రాసుకొని తిరిగి వెనక్కు కూడా చూడకుండా పోయాడు రవి.

''ఇప్పుడే వస్తాను లక్ష్మీ—'' పద్మ వెళ్ళి పోయింది.

ఆమె ఎక్కడికి పోతుందో లక్ష్మికి తెలుసు.

అయినా సరే పద్మను ఆపే శక్తి లక్ష్మికి. రెండు కళ్ళు లేవు నాలుగు కళ్లున్నా సరే ఇప్పుడు లేదు.

డిబేటింగు పోటీ జరిగింది కొద్ది

రోజుల్లోనే. లక్ష్మికి ఇంగ్లీషుమీద మంచి కమాండ్ వుంది.

ముందు సురేఖాబెనర్జీ మాట్లాడింది. భాష, భావం పెద్ద బాగాలేకపోనా ఆక్సెంట్ (ఉచ్చారణ) లో మంచి స్టైల్ మైన్ టైన్ చేసింది—ఆమె ప్రతివాక్యానికీ కరతాళ ధ్వనులే—ఉత్సాహ సూచకమైన శబ్దాలే.

హాలంతా పున్నమి చంద్రుణ్ణి చూచిన సముద్రంలా ఉప్పొంగింది.

ప్రసంగిస్తూ ఒక్కసారి జఘనాలను స్పృశిస్తున్న పొడవైన తుమ్మెద బారు వంటి ఆ జడను ముందుకు వేసుకొని బల్లగుద్ది గట్టిగా ఒక పాయింట్ చెప్పింది.

సత్యభామ కన్పడింది కొందరికి

శశిరేఖ కన్పడింది మరికొందరికి.

శర్మిలా టాగూర్‌ను చూచారు మరి కొందరు.

ఆరేషన్‌లో ఆంగిక ప్రదర్శనకు మార్కులు పడవు—అదొక అవలక్షణం అని లక్ష్మికి తెలుసు—అయినా సరే ఈ గుంపుకు అదంతా ఎందుకు??

లక్ష్మి అసహ్యించుకుంది వీళ్ళ ప్రవర్తనకు.

ఈ చప్పట్లు ఆమె చెవుల్లో సీసం కరిగించి పోసినట్టు అనిపించింది'

తర్వాత ఒకరిద్దరు ప్రసంగించారు—"మిస్ లక్ష్మి" పిలిచారు.

లక్ష్మి లేచింది—సభలో ఆశ్చర్యం!!

వచ్చి డయాస్‌పై వినమ్రంగా నిల 'బడి చేతులను విటారుగా పెట్టుకొని తల కదిలించకుండా ఆరేషన్ ప్రారంభించింది.

"చతుర్నేత్రీ" వెనుకనుండే ఎవరిదో కేక. పక్కున నవ్వారంతా.

ముందు వరుసలో పెద్దలు మాత్రం కోపంతో చూచారు వెనక్కు తిరిగి—ఎవరన్నారో ఎలా తెలుస్తుంది??

అధ్యక్షుడు "సైలెన్సు" అంటూ బల్ల చరిచాడు

అవమానంతో లక్ష్మికి కాళ్ళు వణికాయి.

నోట మాట రాలేదు.

హాల్లోంచి రవీ, వాసూ, జానూ, వాళ్ళందరి గర్ల్‌ఫ్రండ్స్ బయటకు నిష్క్రమిస్తున్నారు.

లక్ష్మికి కళ్ళు తిరుగుతున్నట్లనిపించింది.

డయాస్ దిగిపోయింది—"ఓహో—" గోల చేస్తూ విర్విరామంగా చప్పట్లు.

మాట్లాడిన వారిలో సురేఖాబెనర్జీయే ఉత్తమంగా మాట్లాడినట్లు న్యాయ నిర్ణేతలు తీర్పు చెప్పారు.

"ఆమె ఫస్టుప్రైజు గెలుచుకుంది.

పూర్ణిమనాటి సముద్రంలా మళ్ళీ ఉప్పొంగిన జన సందోహం.

ఆ హడావుడిలో లక్ష్మి ఎప్పుడు ఇంటికి బయులు దేరిందో ఎవడికి పట్టింది కనుక.

* *

"నాన్నా — నేనిక చదువుకోను— నాకు తగ్గ వరుడే వస్తాడు—"నేనుమాత్రం

నగు



ఇక కాలేజీకి పోను—అంతగా కాదంటే ప్రైవేటుగా కట్టుతాను—హిందీ నేర్చుకుంటాను" — ఈ జాలాయిల బారికి పడలేక చివరకు మామకున్న కూతురు సౌజన్యాన్ని, సౌశీల్యాన్ని తండ్రి మెచ్చుకున్నా పెండ్లి సమస్య తలచుకునే సరికి తిరిగి ఆమె చేసింది మంచి పని కాదేమో అనిపించింది.

అయినా—ఆమె నిప్పుడు తిరిగి చదివింప జేయడం ఎవరిసాధ్య మవుతుంది.

లక్ష్మి ఎప్పుడు డిస్ కంటిన్యూ చేసిందో ఎవరికీ తెలియదు. ఎందుకు చేసిందో తెలుసుకునే కోరికా ఎవ్వరికీ లేదు కాలేజీలో. ఒక్క పద్మకు తప్ప. తక్కిన వారెవరూ ఆమె వస్తున్నదో లేదో కూడా పట్టించుకో లేదు.

కాని పద్మకుమాత్రం అసలు విషయం తెలుసు.

లక్ష్మి నేటివరకూ సమాజంలో ఒక సౌందర్య పీఠాన్ని అధిష్టించింది—ఆమెకీ మనుషులెవరూ అక్కర్లేదు నిజమేకాని అలా వాళ్ల తనచే తిరస్కరింప బడుతూనే తన్ను ఆరాధించడం మాత్రం ఆమె అంతరాంతరాల్లో తెలియకుండా దాగిన ఒక కోరిక కావచ్చు—ఆ పీఠాన్ని ఈ నాడు ఆమె కోల్పోయింది. ఆరాధింప బడ్డ చోట ఆమె అవమానం భరించలేదు.

పూలమ్మిన అంగళ్ళో ఆమె కట్టెలమ్మ లేదు.

అందుకే ఆమె రంగస్థలం నుండి నిశ్శబ్దంగా నిష్క్రమించింది — తల్లిదండ్రులకూ లోకానికీ ఎవ్వరికీ తెలియని ఒక అంతరంగ రహస్యం ఇది.

అనావిష్కృతమైన కఠోర సత్యం ఇది.

వాళ్ళ నాయినమ్మ మాత్రం అంది "పాడు మనుషులూ పాడు బుద్ధులూ—మంచి వాళ్ళకు వీధిలో మెసలడంకూడా కష్టమైపోతున్నది—ఏం రావణా కాలమో గాని—"